
కామారెడ్డి పట్టణంలోని వికాస్‌నగర్‌లో..


రామారెడ్డి లో తెలంగాణ విగ్రహం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళ లు


కామారెడ్డిలోని సరస్వతీ శిశుమందిర్ వద్ద..


బాన్సువాడ మండలం కోనాపూర్‌లో..


పెద్దకొడప్‌గల్ మండలం బేగంపూర్‌లో..


కామారెడ్డిలోని పంచముఖి హనుమాన్ ఆలయం వద్ద..


కామారెడ్డిలో బతుకమ్మతో మహిళ



# బతుకమ్మ.. వెళ్లి రావమ్మా

- వైభవంగా సద్దుల బతుకమ్మ
- ఊరూరా పండుగ సందడి
- పూలవనాన్ని తలపించిన ప్రధాన కూడళ్లు, కాలనీలు

**బంగారు బతుకమ్మ ఉయ్యాలో..** కలవారి కోడలు ఉయ్యాలో.. గౌరమ్మగౌరమ్మ ఉయ్యాలో అంటూ ఊరూవాడా మార్మోగింది. తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గౌరమ్మ ఆదివారం గంగమ్మ ఒడికి చేరింది. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. పల్లెలన్నీ పూలవనాన్ని తలపించాయి. గ్రామాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడారు. యువతులు, పిల్లలు దాండియా, కోలాటాలు ఆడారు. అనంతరం శివారు ప్రాంతాల్లోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు. మహిళలు వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు.


కామారెడ్డిలోని ధర్మశాల హన్మాన్ ఆలయం వద్ద..


కామారెడ్డిలో..


ఎల్లారెడ్డి హౌసింగ్‌బోర్డు కాలనీలో వరల్డ్ కప్ నమూనా బతుకమ్మ..




కామారెడ్డిలోని సరస్వతీ శిశుమందిర్ వద్ద...


పిట్లంలో బతుకమ్మ వేడుకలను తిలకిస్తున్న ఎమ్మెల్యే షిండే


నల్లమడుగు గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జాజాల సురేందర్


భిక్కనూర్ మండల కేంద్రంలో..


ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు హన్మాన్ ఆలయం వద్ద..



# విజయానికి ప్రతీక దసరా

- నేడు విజయదశమి
- వేడుకలకు ముస్తాబైన ఆలయాలు

నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 22: ఆశ్వయుజ శుద్ధ దశమిని విజయానికి సంకేతంగా అమ్మవారిని ఆరాధించుకొనే విజయదశమి పర్వదినాన్ని సోమవారం ప్రజలు అట్టహాసంగా జరుపుకోనున్నారు. తొమ్మిది రోజులపాటు వైభవంగా సాగిన దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు దసరానాడే పూర్ణాహుతి, ఉత్తర పూజతో సంపూర్ణం కానున్నాయి. దసరాను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

### పాలపిట్ట దర్శనం

పండుగనాడు పాలపిట్టను చూడడం ప్రత్యేకత. పాండవులు అరణ్య అజ్ఞాతవాసాలను ముగించుకొని రాజ్యానికి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనబడిందని, అప్పటినుంచి వారికి విజయాలు కలిగాయని, అది విజయదశమి రోజు కావడంతో అనాటి నుంచి దశమినాడు పాలపిట్టను చూడడం ఆనవాయితీగా వస్తున్నది. పాలపిట్ట శుభాలకు, విజయాలకు చిహ్నం. పండుగరోజున ఈ పాలపిట్టను చూడడం ఎంతో అదృష్టంగా ప్రజలు భావిస్తారు. పాలపిట్టతోపాటు జంబిచెట్టు దర్శనం చేసుకోవడం ఈ రోజు మరో ప్రత్యేకం.

### మార్కెట్లో సందడి..

విజయదశమిని పురస్కరించుకొని కొనుగోలుదారులతో మార్కెట్లు సందడిగా మారాయి. పండుగ వేళ పండ్లు, పూలు, తమలపాకులు, పలురకాల స్వీట్లకు డిమాండ్ పెరిగింది. నగరంలో బంతి, చామంతి, గులాబీపూల విక్రయాలు జోరందుకున్నాయి. కిలో పూల ధర రూ. 100 నుంచి 150 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు జమ్మి ఆకు, మామిడి ఆకులు తదితర పూజా సామగ్రిని విక్రయిస్తున్నారు.



### ప్రజలకు పోచారం, వేముల దసరా శుభాకాంక్షలు

వేల్పూర్/బాన్సువాడ, అక్టోబర్ 22: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకొనే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ రోజున చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.




